
# బలిపశువులు

## - పి.వి.రామారావు





అడిగితేనే కాని అమ్మకూడా పెట్టదు అనే సామెతలో ఎంత నిజముందో నాకు తెలియదుకాని ఆందోళన లేవదీస్తేకాని ఈ కాలంలో ఏ పనీ జరగదని మట్టుకు ప్రజలు గాఢంగా నమ్ముతున్నారు. మర్కటం మార్జాలం కాలు పట్టుకుని పొయ్యిలోంచి జీడిగింజల్ని బయటకు లాగే చందాన, స్థానికమైన, తాత్కాలికమైన ప్రయోజనాల్ని ఎరగా చూపించి, జనసామాన్యాన్ని, విద్యార్థుల్ని రంగంలోకి తోస్తూ తెరవెనుకనుంచి భాగోతం జరిపించే పెద్ద మనుషులకి ఈ ఆందోళన అనేది ఓ ముఖ్యమైన ఆయుధంగా తయారైంది.

అందరూ పాఠాలు చదివే విద్యార్థులే అయితే దేశం బాగుపడదుకాబట్టి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాఠశాలల్లోనే పునాదులు వేస్తే, ముందుగా స్వయం క్షేమానికీ అటుపైన దేశాభివృద్ధికీ పాటుబడే నాయకులుద్భవిస్తారని ముందు చూపు గల జ్ఞానులు రాజకీయాల్ని విద్యార్థుల మధ్య లేవదీయడంతో కళాశాలల్లో జరిగే ఎన్నికల్లో కూడా కాళ్ళూ చేతులూ విరుగుతున్నాయి.

నీకు వాక్చాతుర్యముంది. అందుకని మన కాలేజి విద్యార్థి సంఘనాయకుడిగా నువ్వుంటే బావుంటుంది. అధ్యక్ష పదవికి పోటీ చేస్తే గెలవడం ఖాయం అంటూ కొందరు స్నేహితులు నన్ను ముగ్గులోకి దింపారు. వెనుక నుంచి ఏవో పార్టీలకి చెందిన వ్యక్తులు అజ్ఞాతంగా అందజేసిన ఆర్థిక సహాయంవల్లా, నా కోసం బరితెగించి కొన్ని వివాదాలలో తలదూర్చి బయటపడ్డ ఓ అరడజను ఆప్త మిత్రుల అండవల్ల మాకాలేజి విద్యార్థుల అధ్యక్షుడిగా ఎలాగో ఎన్నిక కాగలిగాను.

కాలేజిలో జరిగిన సారస్వతిక, సాంస్కృతిక సభల్లోనూ, తదితర కార్యక్రమాల్లోనూ అధ్యక్షుడిగా నేను ప్రవర్తించిన తీరూ, నిర్వహించిన విధులూ అందరి ప్రశంసలూ పొందడంలో కొండంత ఆనందంతో బాటు కించత్ గర్వం కలిగిన మాట వాస్తవం. అయితే నా ఆనందం అట్టే కాలం నిలిచేదికాదని కానీ, అతి త్వరలోనే ఓ పరీక్షా సమయం వస్తుందని కానీ వూహించలేకపోయాను.

'పంచదార కిలో పదహారు రూపాయలా? కాయడు కిర్సనాయిలు పదమూడు రూపాయలా? నిన్నమొన్నటి వరకూ కిలో పది రూపాయలు దాటని కందిపప్పు ఈ రోజు నలభైదాటిందా? బస్సు ఛార్జీలు రాత్రికి రాత్రి ముప్పై శాతం పెంపుదలా? మీరిలా చూస్తూ కూర్చుంటే అదుపులేని ధరలు ఆకాశాన్నంటుతాయి. ఇప్పటికే ఈ ధరల్ని భరించలేక సామాన్య జనం నలిగిపోతున్నారు! విద్యార్థులు రంగంలోకి దూకితే



**నేను రెడీ**

*"నన్నుపయోగించుకోవడం చేతయిన వాళ్ళకి నేను రెడీ" అంటోంది మమతా కులకర్ణి. అయితే అనవసరమయిన గొడవలో పడి ఒకసారి ఇండస్ట్రీకి దూరమైన మమతను ఇపుడు మళ్ళీ ఎవరు ఆహ్వానిస్తారు?*

*ఆహ్వానిస్తే మాత్రం ఈ పోటీకి తట్టుకోగలుగుతుందా? ఇదే పలువురిని ఆలోచనలో పడవేసిన ప్రశ్న. (బుల్లితెరకి ట్రై చేయొచ్చుగా!)*

కాని ఈ పరిస్థితి బాగుపడదు అని నా ఎన్నికకు కారుకులైన వారు కాళ్ళకు బంధం వేసి లాగడం మొదలు పెట్టారు.

"రాయితీలిచ్చి ధరలు తగ్గించుకుంటూ పోతే దేశం ఋణగ్రస్తమైన ఆర్థిక వికాసం పొందుతుందే తప్ప నిజమైన ఆర్థిక వికాసాన్ని పొందదు. ప్రభుత్వం ఒక్కటే మారితే పంటలు బాగా పండుతాయా? ధరలు దిగుతాయా? వానలు సకాలంలో పడాలి. పంటకాల్వల నిర్వహణ సక్రమంగా ఉండాలి. కల్తీ చెయ్యని ఎరువుల్ని దుకాణాలమ్మాలి. అప్పుడు ఉత్పత్తులు పెరుగుతాయి. ధరలు పడతాయి.

"కాని ఉత్పత్తులు పెరగాలంటే మనిషి సక్రమంగా పని చెయ్యాలి. మన దేశ పౌరులకి క్రమశిక్షణ లేదు. అటు ప్రభుత్వరంగంలోనూ, ఇటు పెట్టుబడిదారుల రంగంలోనూ కాలినడకన పోయే కార్మికులు మొదలు, కార్లో పోయే అధికారుల వరకూ స్వయంచింతనే కాని, దేశం దృష్టిలో లేదు!

"మనకి నేల తక్కువ జనం ఎక్కువ. మన దేశంలో కాలానికి విలువలేదు. చదువుకి బరువులేదు. అర్హతకి గుర్తింపులేదు. నిజాయితీకి స్థానం లేదు. నేరానికి శిక్షలేదు. వీటి నన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పాలించే నాయకులొచ్చినా, ప్రజలే వాళ్ళ కాళ్ళకు బంధాలు వేస్తారు!

"ఈ ఆందోళనవల్ల లాభంలేదు. ఏవో చదువులు చదువుకొంటోన్న మమ్మల్ని ఊబిలోకి లాగొద్దు ప్లీజ్"

నా ఉపన్యాసం విని మేత పెట్టి పోషించిన కోడిపుంజు రంగంలోంచి పారిపోయినట్లుగా, వ్యాపారంలో పెట్టుబడి పెట్టి నష్టపోయినట్టుగా బాధపడిపోయి నిందించడం మొదలుపెట్టారు. నాకు మద్దతు నిచ్చిన మిత్రులు నన్ను విశ్వాసఘాతకుడనీ, నిర్వీర్యుడనీ అవహేళన చెయ్యడంతో పౌరుషం వచ్చి నోరూ, కాలూ కదిలించాను.

మొదటి రోజు కాలేజీలోంచి బయటకు వచ్చేసి, నగరంలో ఉన్న ఇతర కాలేజీల్ని, పాఠశాలల్ని మూయించాం. విద్యాలయాలు మూత పడితే సంతోషించేది ఒక్క విద్యార్థులే కాదు అధ్యాపకులు కూడా అని చాలా ఉదాహరణలు దొరికాయి.

రెండో రోజున బజార్లమ్మట పడ్డాం. చాలా మంది మాజోక్యం లేకుండానే దుకాణాలు మూసిపారేశారు. కొంతమంది నయాన, మరికొంతమంది బెదిరించిన మీదట భయానా షట్టర్స్ దించారు. దుకాణాలతంతు ముగిసిన తర్వాత సినిమాహాళ్ళ మీద పడ్డాం. అనుకోకుండా అక్కడే రాద్ధాంతం జరిగిపోయింది.

ఓ సినిమా హాల్లో కొందరి జనుల అభిమాన హీరో ఒంటి చేత్తో వందమందిని చితకబాదే చిత్రం ప్రదర్శింపబడ్తోంది. ఆటముగిసిన తర్వాత హాలు మూసేస్తానని మేనేజరు హామీ ఇచ్చాడు. దానికి మేం ఒప్పుకున్నాం. కాని వెళ్ళిన గుంపులో కలిసిన కొంతమంది ఆకతాయిలు దూసుకుంటూ వెళ్ళి, తలుపులు తోసుకుని హాల్లో ప్రవేశించారు.

హాల్లోకి దూసుకెళ్ళిన జనాల నీడలు తెరమీద హీరోయిన్ పొంగుల మీద పడ్డంతో తాడెత్తునలేచారు ప్రేక్షకులు. నోర్లు జారి శిఖపట్లకుదిగారు హాలు వాడి కుర్చీలు విరిగాయి. తొడ తొక్కిడిగా జనం చెల్లాచెదురయ్యారు. ఆ లోపుగా ఎవరో తెరకినిప్పంటించారు. పోలీసులొచ్చేసరికి హాలు తగలబడింది. వాళ్ళొచ్చి లాఠీచార్జీలు జరిపారు. కొంత మందికి గాయాలు తగిలాయి. ఎగిసిన ఉద్రేకజ్వాలలు పక్కగ్రామాలకి కూడా ప్రసరించాయి.

ఊళ్ళ మధ్య తిరిగే బస్సులు తగలబడ్డాయి. ఆకాశాన్నంటుతున్న ధరల్ని క్రిందకు దింపడానికి, ప్రజలసొమ్ముకి మంటలు పెట్టి వాటిని అంబరంలోకి పంపడం జరిగింది. విద్యార్థినాయకుడిగా నా ప్రతిష్ఠ పెరిగింది.

నేను నలుపక్కలా పంపించిన దూతలు పొరుగూళ్ళలోని విద్యార్థుల్ని రెచ్చగొట్టి వచ్చారు. అయితే పక్కజిల్లా కేంద్రంలోని ఓ పెద్దకాలేజి మూత పడలేదు. ఆ కాలేజి విద్యార్థి నాయకుడు మొదట్లో నేను నా వాళ్ళతో వాదించినట్లుగానే నేను పంపిన దూతలతో వాదించి, వాళ్ళనోళ్ళు నొక్కిపంపాడు. అతని ఎన్నికకు పాలనలో వున్న పార్టీ మద్దతు ఉంది!




ఆటవిడుపు
పిల్లల సచిత్ర మాస పత్రిక
మే 2002
సంచిక
విడుదలయింది
మీ కాపీ కోసం
మా ఏజెంట్ని
అడగండి

"అన్ని ఊళ్ళలోనూ ఆందోళన చెలరేగితే కాని లాభం లేదు. అయినా ఇది ప్రభుత్వాన్ని పడగొట్టడానికి లేవదీసిన ఆందోళన కాదు. రాజకీయాలకతీతమైనది. ధరలు పెరిగిపోతున్నాయి. ధాన్యం పండించేవాడూ ముడి సరుకులందజేసేవాడూ అధోగతిని పొందుతున్నారు. మధ్యవర్తులూ, వర్తకులూ విపరీతంగా ధరలు పెంచి లాభాలు చేసుకుంటున్నారు. వీళ్ళని ప్రభుత్వం దృష్టిలోకి తీసుకురావడమే ఈ ఆందోళన ముఖ్యోద్దేశం! మీ కాలేజి కూడా రంగంలోకి దిగాలి" అని తిరిగి అభ్యర్థన పంపాను.

"ధరలు తగ్గడం మాట దేముడెరిగినా, జరగవలసిన పరీక్షలు వాయిదా పడతాయి. ఫలితాలు సకాలంలో రాకపోతే ఆ వచ్చే సీట్లు కొండెక్కుతాయి! ఒక ఏడాది విద్యార్థులు నష్టపోతారు. వీరావేశంతో ఎందుకో ఏమిటో తెలియకుండా ప్రవర్తించడంవల్ల అంతంత మాత్రపు విద్యార్థుల చదువులు పూర్తిగా నాశనమౌతాయి. ఇది మనల్ని కన్న తల్లి దండ్రులకి మరిన్ని కష్టనష్టాల్ని తెచ్చిపెడ్తుంది" నేనన్న మాటలకి తిరిగి సమాధానం పంపించాడు.

ఆ కాలేజి రంగంలోకి దిగకపోతే ఈ ఉద్యమం నశించిపోతుంది. ఓ మూలనుంచి మంటలార్పేసుకుంటూ పోతారు. ఖాండవదహనంలా ఒక్కసారిగా వ్యాపించాలి. ఫలితం సాధించకుండా ఆందోళన అణగారిపోవడం ఎలా సహించేది? అది నా వ్యక్తిత్వానికి తీవ్రమైన ఘాతం. నా గౌరవానికి భంగం. ఏంచేయాలి? ఒక్కోసారి అహందెబ్బతిన్న మనుషుల రెచ్చిపోతారు! నేనెందుకీ ఊబిలోకి దిగాను? నన్ను విశ్వసఘాతకుడని నిందించడం మూలానేకదా? అరడజనేసి గాజులూ పసుపుకుంకుమలూ పొట్లాలు చేయించి ఆ ఆ కాలేజి విద్యార్థి నాయకులకి పంపించాను. వాళ్ళ కాలేజి గోడలమీద ఆడపిల్లల కాలేజి అని వ్రాయించాను.

మర్నాడు ఆ కాలేజి కూడా విజృంభించింది. రెండు సినిమాహాళ్ళు తగలబడ్డాయి. పోస్టాఫీసుని ధ్వంసంచేశారు. ఓ గూడ్సుబండిని దోచేశారు. మేం గాజులు పంపిన వైనం దిన పత్రికలు ఘోషించాయి.

# నా జీవితం

వేయి కిరణాల తేజస్సుతో
లక్ష మెరుపుల కాంతితో
పొద్దు వాలగానే నా జ్ఞాపకాలలో
మెదులుతావు
చీకటి పడగానే నా ఊహాలలో లీనమౌతావు
అది కనులు కన్న కలయో
అది నిదుర లేని ఊహయో
వాస్తవంబు కంటే తరుగేమి లేదు: చెలీ
అది తృప్తి లేని హాయియో
అది హాయిగున్న బాధయో
నీ చిలిపి క్రియలు కొన్నియా వర్ణించుటకు
నీ అలక అందాలు తగునా వ్రాయుటకు
ఆ చీకటిలో నీ దివ్య స్వరూపము
వెలుగుతుంటే
నీ అధరామృతం వైలుగులో మెరుస్తుంటే....
నీ ముద్దే ప్రపంచంగా......
ఆ మురిపాలే నా జీవితంగా
బ్రతుకుతున్నా !!

- రోషన్ మొగల్

స్తబ్దుగా వున్న మిగిలిన ప్రాంతాల విద్యార్థులు కొదమసింహాల్లా విజృంభించారు. ప్రతి వాడూ ప్రభత్వం సొమ్ము తగలడిందని ఆలోచించేవాడేకాని, ఆ నష్టం చివరికి ప్రజలే భరించవలసివస్తుందని ఎవరూ ఆలోచించలేదు.


పరిస్థితి గంభీరంగా మారి ప్రతి ఊళ్ళోనూ పోలీసులకి విద్యార్థులకీ మధ్య సమరం సాగుతోంది. నేనిప్పుడేం చేయ్యాలి? నన్ను రంగంలోకి త్రోసిన నాయకులకోసం చూశాను. వాళ్ళెక్కడా కనబడలేదు. చెరువు మధ్యలోకి ఈత రానివాణ్ణి విసిరిపారేసినట్లయింది నా పరిస్థితి. ప్రాణభయంతో కాళ్ళూ, చేతులూ కదలాడించడంతప్ప చేయగలిగిందేమీ లేదు. మునిగితే మునగడం లేదా ఒడ్డు చేరడం. ఏదో జరుగుతుంది. ధైర్యం కూడదీసుకున్నాను. ఇది ధరల్ని దింపడం కోసం చేస్తున్న మహాయజ్ఞం అని సమర్థించుకున్నాను. అలా ఆత్మవంచనచేసుకున్నా, ఏదో నైతిక బలంకాస్త కృత్రిమంగానైనా పుంజుకొన్నట్లనిపించింది. యజ్ఞశాలలో అనేకమైన హోమగుండాలుంటాయి. యాగం పూర్తయ్యేవరకూ అగ్ని ఆరకుండా ఆజ్యం పోస్తూనే వుండాలి. అదే ఉద్దేశ్యంగా ఊరూరా బహిరంగ సభలు చేశాను. విద్యార్థులు రక్షణ కల్పించడం పోలీసులు వాటిని ఛిద్రంచేసి సమావేశాల్ని చెదరకొట్టడం పరిపాటైపోయింది.

ఆందోళన లేవదీసిన పదోరోజు సాయంత్రం ఓ బహిరంగ సభలో ఉపన్యాసమిచ్చి, విద్యార్థులకీ జనాలకీ నా వాక్చాతుర్యంతో మరింత వెర్రెక్కించేసి వేదిక మీద ఓపక్కగా కూర్చున్నాను. ఓ స్థానిక విద్యార్థి నాయకుడు ఆవేశంగా మైకుముందర నిల్చుని విప్లవగీతాలు పాడసాగాడు. సరిగా అదే సమయంలో నాకు పరియచంలేని ఓ నడివయస్కుడు నా దగ్గరకొచ్చి నా చేతుల్లో ఓ అట్టపెట్టివుంచి మౌనంగా వెళ్ళిపోయాడు. కొద్దిగా ఆశ్చర్యపోతూ మూతతెరిచి చూశాను. అస్థికలతో కూడిన చితాభస్మం! మడతపెట్టిన ఉంచిన ఓ ఉత్తరం విప్పి చదివాను.

విద్యార్థినాయకుడి....కి,

నువ్వు ఆశీర్వదించి అభిమానంతో పంపిన పసుపుకుంకుమలూ, గాజులూ మా ఊరి విద్యార్థులందుకొని అభినవ ఖడ్గ తిక్కనలే అయ్యారు. ఆందోళనలో అసువులు బాసిన నా ఒక్కగానొక్క కొడుకు అస్థికలు నీకు కానుకగా అర్పించుకోవడంతప్ప మా ఊరి విద్యార్థుల్లో ఇంతటి చైతన్యాన్ని కలిగించిన నీ ఋణం ఏ విధంగా తీర్చుకోవాలో నాకు తెలియటల్లేదు.





**డైలమా**

*"ఇపుడొచ్చే సినిమాల్ని పరిశీలించి చూస్తుంటే అట్టే ఆరోగ్యదాయకంగా లేవు అనిపిస్తోంది. ఇంతకు ముందు హీరోకి చాలా లాంగ్ స్టాండింగ్ వుండేది. ఇపుడు ఓవర్‌నైట్ హీరోలు పుట్టుకొస్తున్నారు. ఓవర్‌నైట్ హీరోలు మాయమైపోతున్నారు. ఇటువంటి సమయంలో ఏ నిర్ణయాలు తీసుకోడానికైనా కష్టంగా వుంది" అంటున్నాడు సంజయ్. (అసలు ఎవరయినా బుక్ చేసుకోడానికి వస్తేగా ఏనిర్ణయాలయినా తీసుకోడానికి!)*

ఇట్లు

ఓ కన్న తండ్రి

నాకు వేరే ఉరిశిక్ష అక్కర్లేదు! ఆ సాయంకాలం పోలీసులతో జరిగిన సంఘర్షణలో పారిపోవడానికి వీలు దొరికినా, కావాలని పట్టుబడిపోయాను. ఆ తార్వత ఏమైందీ అడగవద్దు!

✳ ✳ ✳

"వివిధ జిల్లాల నుంచి రైతు సంఘాల ప్రతినిధులు మీకు వినతిపత్రాలు సమర్పించుకోవడానికి రెండు గంటలనుంచి నిరీక్షిస్తున్నారు" అన్నాడు సెక్రటరీ.

"ఏ విషయమై?"

"అధికంగా దిగుబడి అయిన పోగాకుని స్టేట్ ట్రేడింగ్, కార్పొరేషన్ కొనేటట్లుగా చూడవలసిందని గుంటూరు జిల్లా రైతు సంఘం, పత్తి పంటపూర్తిగా నాశనమైన కారణాన పాత బాకీలు రద్దు చేసి కొత్త ఋణాలు బ్యాంక్‌ల ద్వారా ఇప్పించాలని అనంతపురం రైతు సంఘం, తుఫానులో మట్టికొట్టుకు పోయిన నాసిరకం ధాన్యం ఫుడ్ కార్పరేషన్ వాళ్ళు పాతధరతో కొనాలని కృష్ణా, ప్రకాశం జిల్లాల రైతు సంఘాలూ మూడురెట్లు, అధికంగా దిగుబడియిచ్చిన చెరకుకి ధాన్యానికి ఇటు షుగర్ ఫాక్టరీస్ వాళ్ళు అటు రైస్ మిల్లర్సూ ధరలు తగ్గించేసి పడ్డ శ్రమకి ఫలితం లేకుండా చేసే ప్రయత్నాలు ప్రభుత్వం అడ్డుకోవాలని ఉభయ గోదావరి జిల్లా రైతు సంఘాలూ, ఎరువుల ధరలు పెరిగిపోయాయని విశాఖజిల్లా రైతుసంఘం ఇంకా..."

"వారితోబాటు ఇంకా ఎవరైనా ఉన్నారా?"

"ప్రతి పక్ష పార్టీ ఎమ్.ఎల్.ఏ.లూ పాలకవర్గంలోంచి కూడా కొంత మంది ప్రాంతీయనాయకులూ ఉన్నారు సార్!"

ప్రపంచమంతటా పొగత్రాగడం హానికరమంటూ ఓ చైతన్యం కలుగుతోంటే పోను పోను పొగాకుపంటలకి గిరాకీ పడిపోతుంది. ఓ రెండు మూడు సంవత్సరాలు పొగాకు సేద్యానికి స్వస్తి పలకండని చెప్తే ఎవరూ విన్నారు కాదు! మహారాష్ట్రలో నేలకీ మన రాష్ట్రంలో నేలకీ తేడాలున్నాయి! హైబ్రిడ్ విత్తనాలు అక్కడ మంచి దిగుబడి నిచ్చాయని ఇక్కడి రైతులు వాటికోసం ఎగబడ్డారు. జాగ్రత్త అవసరమని హెచ్చరించినా ఎవరూ పట్టించుకోలేదు. దానికి తోడు ఏ క్రిమి సంహారాలకూ లొంగని మొండి పురుగులు పత్తి పంటని నాశనం చేశాయి. వృద్ధాప్యంలోని కొన్ని మరణాలని ఆత్మహత్యలుగా రంగులు పులిమి రభసచేశారు. మట్టికొట్టుకుపోయిన ధాన్యాన్ని మంచి వాటి ధరతో సమానంగా కొనాలని అడగడంలో న్యాయం కనిపించదు. అధికంగా దిగిన దిగుబడిని మీరు నేరుగా ఇతర రాష్ట్రాలకు పంపించుకోవచ్చునని అనుమతినిచ్చినా ఎవరూ ఆసక్తి చూపించలేదు. వినియోగదారులకు నేరుగా అమ్ముకోండి అంటే ఆ మాటా వినలేదు. ఎంత తక్కువ ధరలో రాయితీలిచ్చి విద్యుత్తు సరఫరా చేస్తున్నా, నీటి సదుపాయాలు పొందుతూ బిల్లులు కూడా చెల్లించకుండా రాష్ట్రమంతా ఈ రైతులు పెట్టే గొడవలకి అంతులేకుండా పోతోంది. పోనీ బక్కచిక్కిన రైతులనుకుంటే సానుభూతి చూపించవచ్చును కాని, వీళ్ళతో నూటికి ఎనభైశాతం మోతుబరి రైతులు!

ప్రభుత్వానికి కొంతైనా ఆదాయం రావాలంటే ఎరువులమీద ఉత్పత్తి పన్నూ అమ్మకం పన్నూ పెంచకతప్పదు! ఇదిలా ఉండగా ఎరువుల, క్రిమిసంహారక మందులు ఉత్పత్తిలో, విక్రయంలో కల్తీలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల ఆర్థికస్థితిని గురించికాని, ఇతర ప్రణాళికల గురించి కాని వీరికి అవగాహనలేదు. ఉన్నా పట్టించుకోరు.

ఆలోచనల్లోంచి తేరుకుంటూ, "ఏదో సమాధానం చెప్పిపంపాలి. లేకపోతే ఉన్న ఆందోళనలు చాలవన్నట్టుగా మరో ఆందోళనకి నాందీ ప్రస్తావనలు జరుగుతాయి. సరే వారిని లోపలికి పంపండి" అన్నాను ముఖ్యమంత్రి హోదాలో.

కూడా వచ్చిన ప్రతిపక్ష పార్టీ ఎమ్.ఎల్.ఏ.ల గురించి నేనాట్టే ఆలోచించక పోయినా, పాలకవర్గంలోని ఎమ్.ఎల్.ఏ.లు కూడా వచ్చి నేను రైతు సంఘాలనాయకుల్ని బుజ్జగించి పంపే ప్రయత్నాల్ని కష్టసాధ్యం చేసినందుకు, లోలోపల వస్తున్న ఆగ్రహాన్ని పైకి కనపడనీయకుండా పెదాల మీద చిరునవ్వు పులుముకుని వారినందర్నీ ఆహ్వానించాను. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ నెగ్గాలంటే కాస్త రంగుపూసుకోక తప్పదు! వాస్తవాలు చేదుగా ఉంటాయి కాబట్టి మాటలకు తేనే పూయక తప్పదు! ❃

